**ః ధనుర్మాసోత్సవమ్ ః శ్రీ ఆండాళ్ శ్రీవ్రత సంకీర్తనలు ః**

**ః రచన : శ్రీమతి తెలికిచర్ల కందాడై సీతమ్మ గారు – 13.01.2022 ః**

**ః సంగీతం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ః**

**ః గానం : డా॥ కొమాండూరి వేంకట కృష్ణ, అధ్యాపకులు, ఎస్.వి. సంగీత నృత్య కళాశాల. ః**

**01.** పల్లవి : గోకుల కలశాబ్ధి చంద్ర కోమలాంగ గోవిందా ।
వేకువనే నుతియింతుము విమల మృదుల చరణములను ॥
॥ గోకుల ॥

**02.** చరణం : మంగళా శాసనము చేయు మాదగు ప్రార్థనను విని ।
రంగుగ మాకొసగుము అంతరంగ కైంకర్యములను ॥
॥ గోకుల ॥

**03.** చరణం : కాల తత్త్వముందు వరకు ఏడేడు జన్మలకు ।
చాలగ నీ దాసులమై సౌఖ్యంబుల నందజేయు ॥
॥ గోకుల ॥

**04.** చరణం : మాదునితర కామ్యములను మాయజేసి సతతము ।
నీదు సేవ యొసగుమయా నీరజాక్ష గోపాలా ॥
॥ గోకుల ॥

\- \- \-